



# • చైనావిషయంలో కెన్నడీ సరసభాషణం
# • కెన్నడీ అధ్యక్షతలో అమెరికా-రష్యా వైఖరులు
# • పోర్చుగల్ పాలాజార్ రోజులు దగ్గరపడినవి

చైనాలోని క్షామపీడితప్రజకు సాయపడడానికి అమెరికా అధ్యక్షుడు కెన్నడీ చూపిన ఉత్సాహాన్ని గూర్చి మరికొంత వృత్తాంతం తెలిసింది. జనవరి 27 న వాషింగ్‌టన్‌లో పత్రికా విలేఖ(ఱ?)ులగోష్ఠిలో ప్రసంగిస్తూ కెన్నడీ ఈ విషయమై ఇట్లనెనట: 'చైనా ప్రజలకు నిజంగా ఆహారానికి అమిత సంకటంగావుంటే నాదేశం మా అవసరంపోను మిగిలిన ఆహారాన్ని అక్కడకు ఆనందంతో ఎగుమతి చేస్తుంది. ఆ వైపున అట్టి ఆహారాన్ని అందుకోవడానికి ఆతురత కన్పించినట్లయితే, అది సాధ్యమే'. ఇప్పటి ప్రపంచపు క్లిష్టపరిస్థితులలో ఇంతకంటె ఎక్కువ న్యాయంగా, సరసంగా, వివేకయుతంగా ఎవ్వరు భాషించగలరు?

ఇంతేగాదు. అదేరోజున, న్యూయార్కులోని విశ్వరాజ్యసమితి నగర్ నుంచి కెన్నడీ ప్రతినిధి అ. స్టీవెన్సన్ పత్రికా సంవాదదాతలగోష్ఠిలో ప్రసంగిస్తూ ఇట్లనెనట: 'ప్రపంచంలో సామరస్యాన్ని, శాంతిని, భద్రస్థితిని సాధించడం నా ప్రథమ ధ్యేయం. ఈ విశాల ప్రపంచంలో చైనా కలిసివున్నదని నేను వేరుగా చెప్పవలెనా?' ఇంతటి ముఖ్యమైన సంకేతాన్ని చైనా గ్రహించగల్గితే అందరికీ మంచిది.

దీనిభావం చైనాపట్ల అమెరికా మెత్తబడిందని కాదు. అదే ప్రసంగంలో అ. స్టీ. చైనా ఆసియాలో చూపే దుందుడుకుతనాన్ని వివరించి, అమెరికాపట్ల చైనాచూపే వైరుధ్యాన్ని విమర్శించి, ఇవన్నీ సవరింపు కావలెననే అభిప్రాయాన్ని లీలగా ఆయన సూచించినాడు.

చైనా ఏవిధంగా ఈసందర్భానుసారంగా ప్రవర్తిస్తుందో చూడవలసియున్నది. ఎదటివారు అన్యాయంగా ప్రవర్తిస్తున్నట్లు కన్పించినపుడు, వారికి ఎన్ని పేర్లు పెట్టినా, వారిని ఎన్నితిట్లుతిట్టినా ప్రచారానికి పనికొస్తుంది. కాని ఎదటివారు వాస్తవికస్థితిని గమనించి సమాధాన పూర్వకమైన సంకేతాన్ని ప్రదర్శించినపుడుసైతం నా కోడికి మూడేకాళ్ళని మూర్ఖించితే అది రాణించదు.

• • •

వాషింగ్‌టన్ నుంచి కెన్నడీ, న్యూయార్కు వి. రా. స. నగర్‌నుంచి అ. స్టీ. గావించిన ప్రకటనలలో ఒకభేదం కనిపిస్తుంది. ఇంతలో క్రుశ్చేవును కలిసే ఆలోచన లేదని కెన్నడీ తెల్పెను. మార్చి మాసంలో (ఒక నెలతర్వాత) విశ్వరాజ్య సమితి సర్వసభ్య సమావేశపు సందర్భంలో క్రుశ్చేవును కెన్నడీ కలియడానికి సిద్ధపడ గలనని, తానూ లోగా కొన్ని చర్చలు మాస్కోలో జరిపివున్నందున క్రుశ్చేవుతో కలిసి మాట్లాడగలననీ అ. స్టీ. ప్రకటించెను.

తాత్పర్యం? కాక, మనమిట్లూహించవచ్చునా? మార్చి మాసంలోగా కెన్నడీ క్రుశ్చేవును కలియడు. దీనివిషయమై మరింత స్పష్టీకరణ ముమ్మందు రాగలదని భావించెదను.

మా యూహకు ఒక ఆధారం కన్పిస్తున్నది. RB-47 వైమానికులను రష్యన్లు విడిచిపెట్టిన తర్వాత వారు స్వదేశం చేరగానే వారిని స్వయంగా కెన్నడీ కలిసి, వారి విడుదలకై సంతోషాన్ని ప్రకటిస్తూ, వాషింగ్టన్ పత్రికాగోష్ఠిలో (పైని సూచింపబడినది) 'ఉభయుల (రష్యా–అమెరికా) సంబంధాల మంచికి కావడానికి వుండే అడ్డంకి ఒకటి తొలగించబడినది' అని ఆయన ప్రకటించెను. అందువలన, వెంటనే క్రుశ్చేవును కలిసే ప్రయత్నం లేదంటే, మార్చివరకు కలయిక వాయిదా పడిందని మనం ఊహించవచ్చును.

ఇంకో ఆధారం: జెనీవాలో ఫిబ్రవరిలో జరగవలసిన అణ్వాస్త్రాల ప్రయోగ నిషేధ, నిరాయుధీకరణ చర్చలు మార్చివరకు వాయిదాపడితే బాగుండునని కెన్నడీ ప్రతినిధి సూచించెను.

ఈ పరిణామాల అంతరార్థం? లోగా, విశ్వరాజ్యసమితి సర్వసభ్య సమావేశ సమయంలో మన నెహ్రూ (మరి నల్గురితో కలిసి) సూచించినదే. ప్రథమంలో ఒకసారి రష్యా-అమెరికా ముఖ్యులు ముఖాముఖీగ నుంచి - పెద్దలు ఉభయపక్షాలవారు మాట్లాడుకున్న తరువాత, ప్రపంచశాంతికి యెన్నో సహాయాలు చేయవచ్చును. అప్పటికి అమెరికన్ల ఎన్నిక పూర్తికాలేదు; అందువలన ఆస్ట్రేలియన్లు, అమెరికా కూటమికి చెందినవారితో సంప్రదించి, మన నెహ్రూ సూచనను నెగ్గనీయలేదు.

ప్రస్తుతం కెన్నడీ ఆ సూచనను అమలు జరపదలచేగాక, అట్టి సమావేశానికి ముందుగా రష్యన్లు ఈ కార్యం కోరని పరిణమం కూడా ఆమోదించాడు. రష్యామీద యెగిరిన చోరీవిమానాలు ఇకమీద అటు పోవని ఆయన తెల్పినాడు. ఐసెన్‌హోవర్ వద్ద, చోరీవిమానాల ఎగురుడుకై, క్రుశ్చేవు క్షమాపణ కోరినాడు. కెన్నడీవద్ద ఆయన అట్టిదేమీ కోరలేదు; ఆ ప్రస్తావనే చేయలేదు. పైగా ఆ చోరీవిమానం కూలినపుడు పట్టుబడి శిక్షింపబడిన వైమానికుడు ఫ్రాన్సిస్ పవర్స్ కూడా విడుదల కాగలడని పవర్స్ తండ్రి విశ్వసిస్తున్నాడు.




అధికార స్వీకారంతోనే రష్యాతో యిచ్చిపుచ్చుకునే విధానాన్ని చేపట్టిన అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనడీ

నిజానికి చోరీవిమానపు హంగామా అంతా, లోగా ఈ శీర్షికలో మేము సూచించినట్లు, చైనాకోసం చేయబడింది. వైరుధ్యాలు గల దేశాలు ఒకదానిమీద కొంటె పరిశీలనకై చోరీవిమానాలను పంపడం సాధారణమే. అంతేగాక, అతి నైపుణ్యంతో అమెరికా వైమానికులు అనేక గస్తీలను నడిపించారు. క్రుశ్చేవు స్వయంగా అమెరికావెళ్లి సామరస్యానికి, సఖ్యానికి ప్రయత్నించి రావడం చైనావారికి ఎంతమాత్రం యిష్టం లేకుండెను. ఆ సమయంలో అమెరికాతో తగాదాకోరకు ఒకమిష ఏదైనా కావలెనని వుండెను. అమెరికన్ల అవివేకం దానిని సమకూర్చింది.

—తరువాయి 11వ పేజీలో


# జనాభా లెక్కలు 1961

## ఫిబ్రవరి 10 - మార్చి 5.



ఈ తేదీల మధ్య, దేశంలోని వివిధ నగరాలలోను, మారుమూల గ్రామాలలోను, పర్వత ప్రాంతాలలోను, వన్యప్రదేశాలలోను, సముద్రాలపైన, సముద్ర తీరాలలోను వున్న యావన్మంది ప్రజలు లెక్కింపబడుతారు.

ఈ లెక్కల సేకరణ కార్యక్రమం ఫిబ్రవరి 10 తేదిన ప్రారంభమై, మార్చి 1-వ తేదిన పరిసమాప్తమౌతుంది. ఈ జనాభా లెక్కలలో యెవరూ మిగిలిపోకుండా, ప్రతి ఒక్కరూ చేర్చబడేటట్టు చేయడానికై, మార్చి 1, 5 తేదీల మధ్య మరొకసారి లెక్కించడం జరుగుతుంది. మీ కుటుంబంలోని పెద్దలు – పిన్నలు అందరూ లెక్కింపబడేటట్టు తప్పక చూడండి.

జనాభా లెక్కలు సేకరించు ఉద్యోగి గురుతరమైన బాధ్యత నిర్వర్తించవలసి వున్నది. కర్తవ్య నిర్వహణలో అతనికి అన్ని విధాల సహాయం జేయడం మన విధి.

జనాభా లెక్కల సందర్భంగా మీరిచ్చే సమాచారమంతా అతి రహస్యంగా వుంచబడుతుంది; పూర్తి రక్షణ ఇవ్వబడుతుంది.

భారత ప్రభుత్వ ప్రకటన

DA-60/643.

# ఇతర జిల్లాలు

## ఒంగోలు పన్నుల పెంపకం

—:x:—

### చెల్లదని కోర్టుతీర్పు : రాజీపథకం రూపొందించుటకు ఉపసంఘనియామకం

1956లో పురపాలకసంఘం తరిఫున ఒంగోలు పట్టణంలో జరిగిన పన్నుల పెంపకం, చట్టవిరుద్ధమనీ, చెల్లదని బాపట్ల సబ్ జడ్జి శ్రీ జి. యస్. శాస్త్రి తీర్పుచెప్పారు. ఈ విషయంలో మునసబ్ కోర్టు యిచ్చిన డిక్రీని ధృవపరుస్తూ, 1956లో విధించిన కొత్తపన్నులు వసూలు చేయరాదనికూడ ఆదేశించారు. 1956లో జరిగిన పన్నుల పెంపు చెల్లరాదని ఒంగోలుపట్టణ సంక్షేమ, రేటు పేయర్ల సంఘం మున్సిఫ్ కోర్టులో దావా వేయగా, ఆ కోర్టు పురపాలక సంఘంమీద డిక్రీయిచ్చారు. దానిమీద పురపాలకసంఘం అప్పీలు చేయగా యిప్పుడీ తీర్పు వచ్చింది. సబ్ జడ్జి తీర్పు చెప్పుతూ, పన్నుల పునఃపరిశీలనకని అవసరంగా పొగిందనీ, స్పెషల్ ఆఫీసరు అధికార దుర్వినియోగం చేశాడనీ, ఆయనచర్యలు చట్టవిరుద్ధంగా వున్నవనీ, చాల సందర్భాలలో పన్నులపెంపకం అధికంగా జరిగిందని అన్నారు.

అప్పీలును కొట్టివేయడంవల్ల యేర్పడిన పరిస్థితిని ఒంగోలు పురపాలక సంఘం చర్చించి, పట్టణ రేటు పేయర్ల సంఘం, ప్రభుత్వం తదితర అధికారులతో చర్చించి, రాజీపథకం రూపొందించేందుకు ఛైర్మన్ శ్రీ ఎ. వి. సుబ్బారావు, శ్రీయుతులు కె. శ్రీమన్నారాయణ, దాసరి నారాయణరావు, మహమ్మద్ ఖాసీం, ఎస్. వి. రాఘవులు సభ్యులుగా ఒక వుపసంఘం ఏర్పాటుచేయబడింది.

* * *

ఒంగోలు వస్త్ర వ్యాపారుల సంఘం క్రొత్తగా నిర్మించుకున్న కార్యాలయభవనము శ్రీ రావిపూడి వెంకటసుబ్బారావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ కాకా లక్ష్మీనరసింహస్వామి అధ్యక్షత వహించారు. సంఘ వుపాధ్యక్షులు శ్రీ నూనె పున్నయ్య సదస్యులకు స్వాగతంచెప్పారు. కార్యదర్శి శ్రీ కాకా శ్రీరాములు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు రాచకొండ సుబ్బారావు, వి. ఉపేంద్రగుప్త, తడవర్తి బసవయ్య వర్తక సంఘ ఐక్యతావశ్యకతనుగురించి ప్రసంగించారు. సంఘాధ్యక్షులు శ్రీ డి. కన్నయ్య వందన సమర్పణంచేశారు.

### రాష్ట్రంలో క్షామ పరిస్థితి

రాష్ట్రంలో కలుప్రాంతాలలో క్షామపరిస్థితి యేర్పడినట్లు వార్తలందుతున్నాయి. గుంటూరుజిల్లా మెట్టతాలూకాలైన పల్నాడు, సత్తెనపల్లి, వినుకొండప్రాంతాలకరవు పరిస్థితి ప్రకటించబడింది. ఇక్కడు అనంతపురం, కర్నూలు, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలలోగూడ వర్షాభావం వలన కరవుపరిస్థితి యేర్పడినట్లు వార్తలొస్తున్నవి.

సెప్టెంబరు–అక్టోబరు నెలలలో రాష్ట్రవ్యాపితంగా క్షామపరిస్థితు లేర్పడినప్పుడు ప్రభుత్వం కొన్ని అత్యవసరచర్యలు తీసుకున్నది. తర్వాత వర్షాలుకురిసి, కొంచం కరవు తీవ్రత సడలిందనగానే, ప్రభుత్వం కరవు పనులు ఆపివేసింది.

మరలా యిప్పుడు అనంతపురంజిల్లా కల్యాణదుర్గం, పెనుకొండ, హిందూపురం, రాయదుర్గం మొదలైన తాలూకాలలో పైర్లు పూర్తిగా నష్టపడినవనీ, మేతలేక పశువులను రైతులు వదలివేస్తున్నారట. అనంతపురం జిల్లాపరిషత్తుకు లోగడ మంజూరుచేసిన రు 7 లక్షల కరవుగ్రాంటును ప్రభుత్వం యింతవరకు యివ్వలేదనీ, డబ్బులేక కరవు నివారణ కార్యక్రమం ఆగిపోయిందనీ, పనులులేక పస్తులు ప్రారంభమై, పస్తులకు కట్టుకోలేక ప్రజలు వలసలు మొదలుపెడుతున్నారట. ఇక్కడ మళ్ళయి ఎకరాల భూవసతిగల రైతుకుటుంబాలు పశువులు, తిండి గడవక, హారి తెప్పల ప్రాంతాలకు పట్టి ప్రత్యేకం పనులకు వెడుతున్నారంటే పరిస్థితి తీవ్రతను మనం గ్రహించవచ్చు.



భారత రాజధానికి విచ్చేసిన ఎలిజబత్‌రాణి, ఫిలిప్‌రాకుమారునికి విమానాశ్రయంలో స్వాగతం. ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ఎలిజబత్‌రాణి, రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్, ఫిలిప్, శ్రీమతి విజయలక్ష్మీపండిట్, ప్రధాని శ్రీ నెహ్రూ చిత్రంలో ఎడమనుండి వరుసగా వున్నారు.

### శాసనసభ్యుల అర్హతలు : చర్చావేదిక

# విజ్ఞానవంతులై వుండాలిగాని డిగ్రీలతో అవసరమేమి?

★ శ్రీ ఐ. శివరామయ్య బి. ఏ. ★

ఈ విషయమై గత 27 తేది 'జమీన్ రైతు'లో ప్రచురితమైన శ్రీ పి. బి. రాఘవేంద్రరావుగారి వ్యాసం చదివాను. ప్రజా నాయకుడుగా, శాసనసభా సభ్యుడుగా ఎన్నికకాగోరువారికి వుండాలంటూ రచయిత చాల నిబంధనలు యేర్పరిచారు. బి. ఏ. డిగ్రీ కనీస విద్యార్హతగా నిర్ణయించారు. ప్రజాసంస్థలలో అనుభవం ఒక కాలబద్ధగా నిర్ణయించారు. ఇవన్నీ చూస్తుంటే యింతకు పూర్వం బ్రిటీషువారు మనకు స్వాతంత్ర్యం ప్రసాదించేముందు శాసనసభ్యులుగా వారిని యెన్నుకొనే ప్రజలకు నిర్ణయించిన అర్హతలు జ్ఞాపకము వచ్చాయి. విద్యాప్రమాణాలు ఒక వ్యక్తి అభ్యర్థిత్వానికి గీటురాయిగా వుండరాదని నా వుద్దేశ్యం.

విద్యకు విజ్ఞానానికి చాల తేడావుంది. విజ్ఞానముకో మహోపయుక్తంలో విద్య ఒక పెద్ద సరిమాత్రమే. విద్యావంతులుకన్నా విజ్ఞానవంతులను యెంతో మెరుగనిపిస్తారు. కాను చేస్తున్నదానిని ఆచరణలో పెట్టి ప్రకటించ

—కొంప 11 వ పేజీలో

### ఒక సూచన

శాసనసభ్యుల అర్హతలనుగూర్చి చర్చించేటప్పుడు శాసనసభ్యులు కేవలం ప్రజాప్రతినిధులే గాకుండ, శాసన నిర్మాతలనే విషయాన్నిగూడ దృష్టిలో వుంచుకొనవలసిందిగా రచయితలను కోరుతున్నాము.

—సం. జ. రై.

### తిరుపతిలో మంత్రులకు సన్మానాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి అల్లూరు సత్యనారాయణరాజుగారలు గతవారం తిరుపతి వచ్చిన సందర్భంలో ఉభయులకు పౌరసన్మానం జరిగింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సి. మునిరెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీ వి. వెంకటమునిశెట్టి మంత్రులకు స్వాగతం చెబుతూ, దినదిన ప్రవర్ధమానమౌతున్న తిరుపతినగర అవసరాలకు, యాత్రికుల సౌకర్యాలకు ధనసహాయం చేసేందుకు తమ వున్నతాధికారాన్ని వినియోగించవలసిదిగా కోరారు.

శ్రీ సత్యనారాయణరాజు గారు సన్మానానికి సమాధానం చెబుతూ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించిన తరువాత తిరుపతి సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదనీ, అందువల్ల దానిని ఆంధ్రలో అవశ్యనగరంగా రూపొందించవలసివుందనీ, అందుకోసం యిప్పటికే ప్రభుత్వం తగు

—కొంప 9 వ పేజీలో


స్థాపితం : 1906. హెడాఫీసు : ఉడిపి (సౌత్‌ఇండియా)

The Canara Banking Corporation Ltd.,

ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్

లిమిటెడ్.

(షెడ్యూల్డు బ్యాంకు)

54 ఏండ్లుగా బాగా స్థిరపడిపోయి - ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మహారాష్ట్ర, మైసూరు, పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో పరివ్యాప్తమై వలరీతిగా 60 బ్రాంచిలు అల్లుకొనివుంటూ - అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపార లావాదేవీలను యీ బ్యాంకు కొనసాగిస్తున్నది. దేశమంతటా ఏజన్సీ ఏర్పాట్లుగూడ కలిగివున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో యీ బ్యాంకు బ్రాంచీలు

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ * నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * చీరాల * తాడిపత్రి.

# పల్లెలు

## మహమ్మదాపురం హైస్కూలు అభివృద్ధి

నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణగారు గత 30 తేదీ మహమ్మదాపురం శ్రీ దొడ్ల శేషారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూలును సందర్శించి, ఆస్కూలు అభివృద్ధికి సంతోషం ప్రకటించారు. జిల్లాకలెక్టరు రాక సందర్భంలో హైస్కూలు కమిటీవారు సభ ఏర్పాటుచేశారు. హైస్కూలు అభివృద్ధిని గురించి హెడ్మాష్టరు శ్రీ ఆర్. హనుమంతరావు నివేదిక చదివారు. కమిటీ అధ్యక్షులు శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి కలెక్టరుగారికి స్వాగత మిస్తూ, వెనుకబడిన తరగతుల బాలుర హాస్టలు అవసరాన్ని నొక్కిచెప్పారు. గ్రామస్తులుకూడ హాస్టలు నిర్మాణంలో కలెక్టరు సహాయాన్ని కోరుతూ, మెమొరాండమును సమర్పించారు.

ఈ హైస్కూలు అభివృద్ధికి శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు విశేషంగా పాటుపడు చున్నారు. స్కూలు నిర్మాణానికి ఐదు ఎకరాల పొలం, రు 50 వేల రొక్కము దాన మిచ్చారు. గత సంవత్సరం జూన్‌లో 10 వ తరగతితో ప్రారంభమైన యీ హైస్కూలు 219 విద్యార్థుల సంఖ్యతో, 43 మంది బాలురకు ఉచితభోజన సౌకర్యంగల హాస్టలుతో విరాజిల్లుచున్నది. ఈ హైస్కూలు భవననిర్మాణానికి ఒకలక్షా 75 వేల రూపాయలు ప్రభుత్వంనుండి శ్రీ సుబ్బారెడ్డిగారు గ్రాంటును సాధించారు. గత ఏడాది ఆగష్టులో భవన నిర్మాణం ప్రారంభమై, పని చాల చురుకుగా జరుగుచున్నది. ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా గృహవసతి కల్పించవలెని ఆ పాఠశాలకు ప్రక్కనున్న స్థలమును కొనుగోలుచేసి వున్నారు. ఎన్నోచోట్ల ఎన్నో హైస్కూళ్ళు నెలకొల్పబడుతున్నా, ఉపాధ్యాయుల గృహవసతి విషయం పట్టించుకొనేవారు లేరు. శ్రీ సుబ్బారెడ్డి ఈవిషయంలో కృషిచేయడం అభినందనీయం. శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి సోదరుల కృషితో మహమ్మదాపురంలో ఒక ఆదర్శ వున్నతపాఠశాల రూపొందడం మూదావహమైన విషయం. కలెక్టరు శ్రీ రామకృష్ణ గారుగూడ శ్రీ సుబ్బారెడ్డి దానశీలతను ప్రశంసించారు.

* * *

గత 30 తేదీ పై హైస్కూలు ఆవరణంలో మహాత్మా గాంధీ వర్ధంత్యుత్సవం జరిగింది. పాఠశాలవిద్యార్థులు సూత్రయజ్ఞం జరిపారు. సాయంత్రం కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణ గారి అధ్యక్షతన సభజరిగింది. సభాధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవ రెడ్డి, జమీన్ రైతు సహాయసంపాదకుడు శ్రీ గోపాలకృష్ణయ్య, మహాత్మా గాంధీ, తదితర మృతవీరులకు భక్త్యాంజలి ఘటిస్తూ, వారి ఆశయ సాఫల్యానికి కృషిచేయ లసినదిగా గ్రామస్తుల నుద్బోధించారు. హెడ్మాష్టరు శ్రీ హనుమంతరావు వందనసమర్పణం చేశారు.

కలెక్టరుగారి వార్థం శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి అల్పాహారవిందు చేశారు. ఆనాటి హైస్కూలు కార్యక్రమం ఏర్పాట్లకు జిల్లాసంక్షేమాధికారి శ్రీ కొలకుల నారాయణరావుగారు స్వయంగా అజమాయిషీ వహించారు. — మా. వి



బ్రిటిష్‌రాణి శ్రీమతి ఎలిజబెత్ గత 21 తేది ఢిల్లీ రాజఘాట్‌లోని మహాత్మగాంధి సమాధివద్ద ఒకమొక్కను నాటి నీరు పోస్తున్నారు.

## చినక్రాక కళాకేంద్రం

ఆటపాటలయందు, నాటక కళాసేవయందు కృషిచేయుటకు "జాతీయ విజ్ఞాన వికాసకేంద్రం" స్థాపించబడి; శ్రీ బండి జనార్దనరెడ్డి అధ్యక్షుడుగ, శ్రీ శీలం హజరత్ రెడ్డి కార్యదర్శిగ; శ్రీ పాన్నూరు చినసుబ్బయ్య శెట్టి కోశాధికారిగా; శ్రీ బండి గోపాలరావు శ్రీ చలం పెంచలయ్యగారలు సలహా సభ్యులుగా ఎన్నుకొబడినారు.

ఈ సంఘ నిర్మాణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కరాణ భాషాఖాన్, గ్రామసేవకుడు శ్రీ యం. హనుమంతరావు గారలు ఎంతోసలహా, సహకారాలిచ్చారు.

—ఓ. వి.

## సంగం హరిజనదినోత్సవం

గత 30 తేది రాత్రి కోవూరుతాలూకా సంగం గ్రామంలో కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణ అధ్యక్షతన హరిజనదినోత్సవం జయప్రదంగా జరిగింది. అస్పృశ్యతా నివారణావశ్య

—కొరవ 8-వ పేజీలో

# పల్లె పల్లెన భారత రిపబ్లిక్ దిన ఆనందోత్సవం

### వెంబులూరు

వెంకటగిరి తాలూకా వెంబులూరులో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శ్రీ రాం తిరి పాలయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో కాపస సభ్యులు శ్రీయుతులు పి. వెంకటస్వామి రెడ్డి, అల్లం కృష్ణయ్య, బి. డి. ఓ. శ్రీ మాణ్‌సింగ్ గారలు ప్రసంగించారు. —ఓ. వి.

### నిడిగల్లు

పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు గాంధీజీపటమును వీధులలో ఊరేగించినపిదప పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పరే పోలిరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యత వివరించబడింది. "బూరెల మూకుడు" నాటిక ప్రదర్శనం, పిల్లలకు మిఠాయి పంపకం జరిగాయి. —డి. జి. రామారావు

### తడ

గ్రామ ప్రాథమిక పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో, శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి జాతీయపతాకము నెగుర వేశారు. బాలబాలికలు జాతీయగీతాలాపనచేస్తూ ఉత్సవం జరిపారు. కంటి, గ్రుడ్డి, చెవిటివారి సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. వి. శేషయ్య పాల్గొన్నారు. నాటిసభకు అధ్యక్షత వహించిన శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి, తడ మాధ్యమిక పాఠశాల హెడ్మాష్టరు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

—వి. వెంకురామయ్య.

తడ మిడిల్ స్కూలులోకూడ రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి దేశాభ్యుదయకృషిని వివరించారు. శ్రీయుతులు కె. ఆనందరావు, జి. సీతారామశాస్త్రి, ఏ. వి. కృష్ణయ్యగారలు వుపన్యసించారు. పాఠశాలపిల్లలు బుర్రకథ చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు వందన సమర్పణం చేశారు.

—యస్. వి. సుబ్బయ్య.

### వెంగంపల్లి

ఆత్మకూరు తాలూకా వెంగంపల్లి గ్రామంలో, స్పెషల్ సమితి వున్నత ప్రాథమిక పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో, విద్యార్థిబృందం జాతీయనాయకుల పటములతో గ్రామోత్సవం జరిపారు. ఆనాడు సభకుఅధ్యక్షత వహించిన వి.ఎల్. డబ్ల్యు. శ్రీ కె. కోటినాగయ్య, శ్రీ సుబ్రం వెంకటశేషయ్యగారలు వుపన్యసించారు. ఆమనిచిరివెళ్ల, వెంగంపల్లె పంచాయతీల అధ్యక్షులు, పిల్లలకు మిఠాయిపంపకం జరిపించారు.

—డి. ఏ. ఓబులరాజు.

### పంటపాళెం

పంటపాళెం పాఠశాల ఆవరణంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో యువక మండలి సభ్యుడు శ్రీ ఏ. చంద్రశేఖరరెడ్డి జాతీయ పతాకమును ఆవిష్కరించారు. తర్వాత పిల్లల ఆటలపోటీలు జరిగాయి. సాయంత్రం పంచాయతీ అధ్యక్షులు శ్రీ సి. వి. శేషారెడ్డి అధ్యక్షతన జరిగినసభలో గ్రామైక్యత, గ్రామాభ్యుదయానికి గ్రామస్తులసహకారం అధ్యక్షుని ద్వారా వివరించబడినవి. వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు శ్రీ ఖాదరుఖాన్ బాలబాలికలకు బహుమతులు పంచారు. హెల్త్ యిన్‌స్పెక్టరు శ్రీ దశరథరామయ్య, శ్రీ డి.యల్. మోహనరావుగారలు, విద్య, ఆరోగ్యం, పిల్లలశ్రమశిక్షణగురించి ప్రసంగించారు. పిల్లలకు తక్కువెల్లాలు పంచబడ్డాయి.

—యస్. చెన్నకేశవయ్య.

### కొత్తపాళెం

కోటప్రాంతం కొత్తపాళెం పంచాయతీ మాధ్యమిక పాఠశాలలో హెడ్మాష్టరు శ్రీ

—కొరవ 10వ పేజీలో

జమీన్ రైతు

ప్లవ ఉగాది సంచిక

**17-3-1961** తేది వెలువడుతుంది

¼ డెమ్మీ సైజులో, అందమైన వర్ణముఖ చిత్రంతో, రాజకీయ సాహిత్య వ్యాసాలతో, పద్య, గేయ సమన్వితంగా ఆకర్షణీయంగా వుంటుంది.

విజ్ఞానదాయకమైన వ్యాసాలు - రసస్ఫోరకమైన పద్యాలు గేయాలు - వ్యంగ్య రచనలు - చిత్రాలు - విశిష్టమైన ఫొటోలు స్వీకరించబడును.

ప్రకటనదార్లకు సదవకాశం

వివరాలకు

మేనేజరు, 'జమీన్‌రైతు', నెల్లూరు

